నమస్తే తెలంగాణ
సూర్యాపేట
5 | నల్లగొండ, శుక్రవారం 19 జూలై 2024 | SURYAPET

జాతీయ స్థాయి హాకీ పోటీలకు నల్లగొండ క్రీడాకారుల ఎంపిక

అఖిల్, రాకేశ్

నల్లగొండ రూరల్, జూలై 18 : గత నెల 30న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి హాకీ స్టేడియంలో జరిగిన రెండో హాకీ ఇండియా సబ్ జూనియర్ మెన్ సౌత్ జోన్ సెలక్షన్స్‌లో నల్లగొండ పట్టణంలోని గొల్లగూడకు చెందిన గోగుల అఖిల్, కుంచెం రాకేష్ జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు హాకీ అసోసియేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కూతురు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇమామ్ కరీం తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన వారిని గురువారం సూర్యాపేట హాకీ అసోసియేషన్ కార్యదర్శి లింగయ్య, యాదాద్రి కార్యదర్శి భోనగిరి శ్రీనివాస్ వారిని అభినందించారు. టోర్నమెంట్ కేరళ రాష్ట్రం కొల్లంలో ఈ నెల 20 నుంచి 28 వరకు జరుగనుంది. క్రీడాకారులను అభినందించిన వారిలో హాకీ సీనియర్ క్రీడాకారులు ఎండీ దావుద్ అలీ, ఎండీ యపర్, అజీజ్, ఫరూక్, శ్రీనివాస్, శేఖర్ ఉన్నారు.

లండన్‌లో ఉన్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ సెల్ ఉపాధ్యక్షుడు నవీన్‌రెడ్డి, అధికార ప్రతినిధులు రవికుమార్, ప్రదీప్, సురేశ్, నవీన్

రుణమాఫీలో సగానికి సగం గల్లంతే

గందరగోళంగా లబ్ధిదారుల జాబితా

- గందరగోళంగా లబ్ధిదారుల జాబితా
- గోప్యంగా రుణమాఫీ ప్రాతిపదిక
- కుటుంబం యూనిట్‌గానే రుణమాఫీ?
- ప్రతి పట్టాదారునికి రుణమాఫీ లేనట్లేనా...
- పెండింగ్ జాబితాలో భార్యాభర్తల రుణాలు
- లబ్ధిదారుల జాబితాపై స్పష్టత కరువు
- రెండు రోజుల్లో తుది జాబితాలంటూ ప్రచారం
- గురువారం నాటి జాబితాలతో రైతన్నల్లో తీవ్ర ఆందోళన
- ఉమ్మడి జిల్లాలో 1.76లక్షల మంది రైతులకు రూ.941 కోట్ల లబ్ధి
- కేసీఆర్ హయాంలో ఒక్కనల్లగొండలోనే 1.65లక్షల మందికి రూ.1,044కోట్లు


మర్రిగూడెం రైతువేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్‌కు రైతులు హాజరు కాకపోవడంతో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

నల్లగొండ ప్రతినిధి/సూర్యాపేట, జూలై 18 (నమస్తే తెలంగాణ) : అట్టహాసంగా ఎక్కడలేని హంగామాను ప్రదర్శిస్తూ కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన రుణమాఫీలో తొలిరోజు గురువారం తీవ్ర గందరగోళం, అయోమయం నెలకొంది. లబ్ధిదారుల జాబితాలో స్పష్టత లేకుండానే, వాటిని గ్రామాల వారీగా ప్రదర్శించకుండానే ప్రభుత్వం హడావుడి చేయడం పట్ల విస్మయం వ్యక్తమవుతున్నది. లక్ష రూపాయల వరకు పంట రుణాలు తీసుకున్న రైతుల సంఖ్య భారీగా ఉండగా గురువారం నాటికి ప్రభుత్వం ప్రకటించిన లెక్కల్లో సగానికి సగం గల్లంతు కావడం గమనార్హం. గతంలోనే ఉమ్మడి జిల్లా పరిధిలో రూ.లక్ష వరకు రుణాలు పొందిన రైతుల సంఖ్య సుమారు 3.50లక్షలు ఉంటుందని అంచనా వేశారు. తీరా తొలి రోజు ప్రకటించిన లెక్కల్లో మాత్రం 1.76లక్షల మంది రైతులే ఉండడంతో ఇందులో మతలబు ఏమిటో అర్థంకాని పరిస్థితి నెలకొంది. మిగతా రైతులను ఏ ప్రతిపాదికన పక్కన పెట్టారన్నది తేలాల్సి ఉంది. రేషన్ కార్డులోని కుటుంబ ప్రతిపాదికనే రుణమాఫీ వర్తింప చేస్తూ దొడ్డిదారిన లబ్ధిదారుల సంఖ్య భారీగా కుదించినట్లు రైతు సంఘాల నేతలు అనుమానిస్తున్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో లక్ష రూపాయల రుణమాఫీ పథకం అనేక అనుమానాలకు నిలయంగా మారింది. లబ్ధిదారుల సంఖ్య కుదించేందుకే ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేసినట్లు తెలుస్తున్నది. వాస్తవంగా ఉమ్మడి జిల్లా పరిధిలో సుమారు 6లక్షల వరకు రైతులు పంట రుణాలు పొంది ఉంటారని అంచనా. ఇందులో కనీసం మూడున్నర లక్షల మంది రైతులు లక్ష రూపాయల వరకు రుణాలు పొందిన రైతులు ఉంటారని గతంలో ఓ సారి అధికారులు అంచనా వేశారు. తీరా గురువారం నాటి లెక్కల్లో మాత్రం ఉమ్మడి జిల్లాలో కేవలం 1,76,683 మంది రైతులే ఉన్నట్లుగా అధికారికంగా ప్రకటించడం గమనార్హం. వీరికి రుణమాఫీ ద్వారా రూ.941.29 కోట్ల లబ్ధి చేకూరనున్నట్లు వెల్లడించారు. ఇక్కడే అసలు మతలబు దాగి ఉందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం రుణమాఫీ చేశామంటే చేశామన్నట్లుగా చెప్పుకోవడానికే తప్ప నిజమైన లబ్ధిదారులందరికీ రుణమాఫీ వర్తింప చేయాలన్న ఆలోచనతో లేనట్లు తెలుస్తున్నది. అందుకే రుణమాఫీ లెక్కల పైనా ఆది నుంచి తీవ్ర గందరగోళం నెలకొంది.

రుణాల జాబితా బ్యాంకుల పంపారా?

వ్యవసాయ అధికారులను అడిగితే లీడ్ బ్యాంకు వాళ్లను అడుగమని, బ్యాంకు జాబితాల్లో కనిపించకపోయే సరికి తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తమ పరిధిలోని వ్యవసాయ అధికారులను లేదా తాము రుణం తీసుకున్న బ్యాంకు, సొసైటీలను సంప్రదించినా సరైన సమాధానం దొరుకలేదు. క్షేత్ర స్థాయి అధికారులు సమాధానం చెప్పలేక ఈ జాబితా ఏ ప్రతిపాదన రూపొందించారో తమకు కూడా తెలువదని, నేడోరేపో తుది జాబితా వస్తుందని చెప్పడం కనిపించింది. ఇక దీంతోపాటు మరో సమస్య తలెత్తినట్లు తెలిసింది. రైతు రుణాలపై వడ్డీని సిస్టం ప్రకారం లెక్కిస్తే కొంత తక్కువగానూ మ్యానువల్‌గా లెక్కిస్తే కొంత ఎక్కువగానూ వస్తున్నట్లు సమాచారం. సిస్టం ప్రకారం వడ్డీతో కలిపే బ్యాంకులు లబ్ధిదారుల రుణ జాబితాను అందించినట్లు తెలిసింది. ఇదే పద్ధతిలో రుణమాఫీ వర్తింప చేస్తే రైతుల పేరుతో మరింత వడ్డీ బ్యాంకుల్లో మిగిలిపోనుంది. ఒకసారి రుణమాఫీ అన్నాక రైతులు మ్యానువల్‌గా చేసిన వడ్డీకి ఎగనామం పెడుతారని బ్యాంకర్లు ఆందోళన చెందుతున్నారు.

నాడు ఒక్కనల్లగొండలోనే రూ.1,044కోట్లు

కేసీఆర్ సర్కార్ హయాంలో 2014 జూన్ నుంచి 2018 డిసెంబర్ 11 లోపు లక్ష రూపాయల వరకు రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీని వర్తింప చేశారు. దీన్ని నాలుగు విడుతల్లో కలిపి 99,999 రూపాయల వరకు అమలు చేశారు. లక్ష రూపాయల రుణమాఫీ అమలుకు చర్యలు చేపడుతుండగా ఎన్నికల కోడ్ వచ్చింది. అయినా సరే రూ.99,999 వరకే ఒక్క నల్లగొండ జిల్లాలోనే మొత్తం 1,65,300 మంది రైతులకు రూ.1,044 కోట్ల రుణమాఫీ వర్తింపచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయ రుణమాఫీ అంటే నల్లగొండ జిల్లాలో కేవలం 82,999 మంది రైతులకు గానూ రూ.453 కోట్లే రుణమాఫీ చేస్తుండడం గమనించదగ్గ విషయం. కేసీఆర్ హయాంలో లక్ష లోపే అంతమంది ఉంటే ప్రస్తుతం లక్ష వరకు అంటే ఆ సంఖ్య మరింత పెరుగాల్సి ఉంది. కానీ లక్ష రుణమాఫీలో గతం కంటే లబ్ధిదారుల సంఖ్య సగానికి సగం కుదించడం అంటే ఆర్థికంగా భారం తగ్గించుకునే తెరచాటు కుట్రలేవో ఉన్నట్లు అనుమానాలు మొదలయ్యాయి. దీనిపై రానున్న రోజుల్లో మరింత స్పష్టత వస్తే రైతుల రియాక్షన్ ఎలా ఉంటుందనేది వేచి చూడాల్సిందే.

కుటుంబం యూనిట్‌గానే..?

రేషన్‌కార్డు ఆధారంగానే రుణమాఫీ అంటూ ముందుగా ప్రకటించిన రేవంత్ రెడ్డి సర్కార్ తర్వాత రైతులు, విపక్షాల ఆగ్రహంతో పట్టాదారు పాసుపుస్తకమే ప్రతిపాదిక అంటూ వెల్లడించిన విషయం తెలిసిందే. కానీ గురువారం నాటి జాబితాలను పరిశీలిస్తే రేషన్‌కార్డులోని కుటుంబం ఆధారంగానే రుణమాఫీ లబ్ధిదారులు ఎంపిక జరిగినట్లుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దాంతో లబ్ధిదారుల సంఖ్య భారీగా తగ్గిపోయిందని తెలుస్తున్నది. రేషన్‌కార్డు ఆధారంగా ఉన్న కుటుంబంలోని ఇద్దరు ఆపై వ్యక్తుల రుణాలు కలిపి రూ.లక్ష దాటితే వారిని ప్రస్తుతం పక్కన పెట్టేసినట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. ఇక భార్యభర్తలు వేర్వురుగా పంట రుణాలు తీసుకున్నా వారిద్దరివీ కలిపి రూ.లక్ష రుణం దాటితే వీరికి కూడా గురువారం నాటి జాబితాలో చోటు దక్కలేదు. గురువారం చాలా చోట్ల రూ.లక్ష లోపు రుణాలు తీసుకున్న వారి పేర్లు సైతం వాళ్లను అడిగితే వ్యవసాయ శాఖను అడగాలని తప్పించుకునే ప్రయత్నాలు చేశారు. ప్రస్తుతం ప్రకటించిన లెక్కలు సైతం నేరుగా హైదరాబాద్ కేంద్రంగా ఆయా బ్యాంకర్లు ఇచ్చిన డాటా ప్రకారమే ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో చాలా కమర్షియల్ బ్యాంకులు క్షేత్రస్థాయిలో లెక్కలు పైకి పంపనట్లు ప్రచారం జరుగుతుంది. నల్లగొండ మండలం గుండ్లపల్లికి చెందిన రెండు కమర్షియల్ బ్యాంకుల్లో పంట రుణాలు పొంది ఉన్నారు. ఈ రెండు బ్యాంకుల నుంచి లక్ష లోపు రుణాలు పొందిన రైతులు వంద మందికి పైగానే ఉండగా గురువారం నాటి జాబితాలో వీరు పేర్లు గల్లంతైనట్లు సమాచారం. రైతులు వెళ్లి సదరు బ్యాంకు అధికారులను సంప్రదిస్తే అసలు తమను ఎవరూ కూడా రుణాల జాబితానే అడగలేదని చెప్పడం గమనార్హం. ఇలానే జిల్లాలో పలు చోట్ల బ్యాంకుల నుంచి వివరాలే సేకరించలేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో పాటు కోఆపరేటివ్ సొసైటీల్లో పంట రుణాలు తీసుకున్న రైతుల జాబితాల్లోనూ గందరగోళం నెలకొంది. రుణమాఫీ వర్తిస్తున్న రైతుల సంఖ్యపై గురువారం స్పష్టత కొరవడింది. ప్రభుత్వం వైపు నుంచి మాత్రం రుణమాఫీ డబ్బులంటూ నేరుగా సొసైటీల ఖాతాల్లో జమైనట్లు తెలిసింది. నల్లగొండలోని గొల్లగూడ సొసైటీకి రూ.2కోట్ల రుణమాఫీ డబ్బులు ఖాతాలో జమైనా..లబ్ధిదారులు ఎవరనే దానిపై సొసైటీ అధికారులకే స్పష్టత కొరవడినట్లు సమాచారం. వాస్తవంగా ఇక్కడ రూ.లక్ష లోపు రుణ గ్రహీతలకే మరో రూ.2 కోట్ల అవసరం అవుతాయని అంచనా. ఇలా బ్యాంకుల్లో చూసినా, సొసైటీల్లో చూసినా రుణాలు తీసుకున్న రైతులకు.. ప్రభుత్వం ప్రకటించిన లబ్ధిదారులకు మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నట్లు స్పష్టమవుతున్నది. దీనివల్ల దాదాపు 50శాతానికి పైగా రైతులు రుణమాఫీకి దూరం అవుతారన్న సందేహాలు నెలకొన్నాయి.

వేడుకల్లో ఎంపిక చేసిన రైతులే

రూ.లక్ష రుణమాఫీ పేరుతో ప్రభుత్వం గురువారం రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన వేడుకలకు అసలైన రైతుల నుంచి ఆదరణ కరువైంది. గ్రామాల్లో చాలా మంది రైతుల పేర్లు జాబితాల్లో కనిపించలేదు. పైగా లబ్ధిదారుల జాబితాలను సైతం సాయంత్రం వరకు చాలా గ్రామాల్లో వెల్లడించలేదు. దీంతో వేడుకల్లో వ్యవసాయ అధికారులు, సంబంధిత శాఖల వారు, పలువురు కాంగ్రెస్ ముఖ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముందుగా ఎంపిక చేసిన రైతులే కనిపించారు. చాలాచోట్ల జాబితాలో పేర్లు లేని రైతులు ఉత్సవాల దగ్గరికి వచ్చి అధికారులను అడిగే ప్రయత్నం చేస్తే ఒకటిరెండు రోజుల్లో తుది జాబితా వస్తుందని చెప్పడం గమనార్హం. రుణమాఫీ లబ్ధిదారులఎంపిక ఏ ప్రతిపాదికగా చేశారన్న దానిపై ఇప్పటివరకు ఎవరూ సరైన సమాధానం ఇవ్వకపోవడం పట్ల రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు.

రుణమాఫీ జాబితా..

జిల్లా	రైతులసంఖ్య	డబ్బు(కోట్లలో)
నల్లగొండ	83,124	454.49
సూర్యాపేట	56,274	282.98
యాదాద్రి	37,285	203.82
మొత్తం	1,76,683	941.29

దార్శనికుడు జగదీశ్‌రెడ్డి

- ఘనంగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు

సూర్యాపేటలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి తినిపించుకుంటున్న మాజీ ఎంపీ బడుగుల, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట టౌన్/నల్లగొండ రూరల్, జూలై 18 : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతోపాటు అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కేకులు కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేయడంతోపాటు పలు చోట్ల అన్నదానాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. పేదలకు చీరెలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వాస్పత్రుల్లో రోగులకు పండ్లు అందజేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలతో కలిసి భారీ కేకును కట్ చేశారు. నల్లగొండలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, నల్లమోతు భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల భగత్ పాల్గొని కేకును కట్ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా రూపురేఖలు మార్చిన దార్శనికుడు జగదీశ్‌రెడ్డి అని నేతలు కొనియాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్ అధ్వర్యంలో జగదీశ్‌రెడ్డి రాజకీయ ప్రస్థానంపై రూపొందించిన వీడియో క్లిప్‌ను ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో కేక్ కట్ చేస్తున్న మాజీ జడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, నల్లమోతు భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల భగత్ తదితరులు

కార్యదర్శులు వై.వెంకటేశ్వర్లు, నిరంజన్ వలీ, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ గౌడ్, నాయకులు కటికం సత్తయ్య గౌడ్, నాయకులు ఉప్పల ఆనంద్, గండూరి ప్రకాశ్, గుర్రం సత్యనారాయణ రెడ్డి, జీడి భిక్షం, నెమ్మాది భిక్షం, వెంపటి సురేశ్, సవరాల సత్యనారాయణ, చీర పంకజ్, బొర్ర సుధాకర్, మందడి సైదిరెడ్డి, కొండూరు సత్యనారాయణ, పిచ్చయ్య, రామ్మోహన్, బోనగిరి దేవేందర్, దేప వెంకట్‌రెడ్డి, గాదె రాంరెడ్డి, తుమ్మల లింగస్వామి, బొమ్మరబోయిన నాగార్జున, బడుపుల శంకర్, గంజి రాజేందర్, గుండెబోయిన జంగయ్య, బూర బాలసైదులు, కక్కిరేణి నాగయ్య, ముదిరెడ్డి అనిల్ రెడ్డి, కల్లెట్లపల్లి శోభన్, యరకల కౌషిక్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శ్రీను, మద్దికుంట్ల చింటూ, నరేందర్ పాల్గొన్నారు.

నల్లగొండలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్ నారాయణరెడ్డి

రూ.31వేల కోట్ల రుణమాఫీ చరిత్ర తెలంగాణదే

- నల్లగొండ జిల్లాలోనే అత్యధికంగా రూ.481 కోట్ల రుణమాఫీ
- రుణమాఫీ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నీలగిరి, జూలై18 : ఒకేసారి రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేసి దేశంలో చరిత్ర సృష్టించిన రాష్ట్రం తెలంగాణేనని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మొదటి విడుత లక్ష రుపాయల లోపు రుణాల విడుదల సందర్భంగా గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు అప్పులపాలు కాకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం రుణమాఫీ చేపట్టిందన్నారు. రుణమాఫీ కింద రాష్ట్రంలోనే అత్యధికంగా నల్లగొండ జిల్లాకు రూ.481.63 కోట్లు వచ్చాయని తెలిపారు. రుణమాఫీకి సంబంధించి రైతుల ఖాతాల్లో నిధులు జమ కాకపోయినా, ఎవరైనా బ్యాంకరు పాత బకాయి కింద జమ చేసినా తన కుగానీ జిల్లా కలెక్టర్‌కుగానీ ఫోన్ చేయాలని చెప్పారు. మరో వారం రోజుల్లో రూ.లక్షన్నరలోపు రుణాలున్న వారివి, ఆ తర్వాత వారంలో రూ.2లక్షల లోపు రుణాలున్న వారివి మాఫీ అవుతాయని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, తరగతి గదుల నిర్మాణం వంటి వాటికి రూ.60 కోట్ల పనులు చేపట్టామన్నారు. అన్ని పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణకు సమాలోచన చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుల పూర్తి కోసం గ్రీన్ చానల్‌లో నిధులు పెట్టించి 26 నెలల్లో పనులు పూర్తి చేసేలా సీఎం నిర్ణయం తీసుకున్నారన్నారు. కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ లక్ష రుపాయలలోపు రుణాలున్న రైతులందరికీ గురువారమే బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారని తెలిపారు. రుణమాఫీని ఇతర బాకీల్లో జమ చేయొద్దని బ్యాంకర్లకు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ఏమైనా సందేహాలు ఉంటే ప్రత్యేకంగా నోడల్ అధికారిని ఏర్పాటు చేశామని, జేడీఏ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ నంబర్ 7288800023 ఏర్పాటు చేశామన్నారు. రుణమాఫీ డబ్బులు జమ కాకుంటే ముందుగా రైతులు వారి బ్యాంకు ఖాతా ఉన్న బ్యాంకుకు వెళ్లి రుణమాఫీ మొత్తం జమైంది లేనిది తెలుసుకోవాలని, ఒకవేళ జమ కానట్లయితే సంబంధిత మండల వ్యవసాయ విస్తరణ అధికారికి ఫిర్యాదు చేయాలని తెలిపారు. వారి ద్వారా జిల్లా ఫిర్యాదుల విభాగానికి వచ్చిన ఫిర్యాదులన్నీ వెంటనే జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ద్వారా సమీక్షించి పరిష్కరిస్తారని చెప్పారు. ఒకవేళ రాష్ట్రస్థాయిలో పరిష్కారం చేసేవైతే రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ శ్రీనివాస్, జేడీఏ శ్రావణ్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో ట్రాక్టర్ నడిపిన కోమటిరెడ్డి

రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా గురువారం క్లాక్‌టవర్ సెంటర్ నుంచి ఎంఎన్ఆర్ ఫంక్షన్‌హాల్ వరకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రారంభమైన సభలో సీఎం రేవంత్‌రెడ్డి తిప్పర్తి మండలం కేశరాజుపల్లి గ్రామానికి చెందిన రాజు అనే రైతుతో ముఖాముఖిగా మాట్లాడారు.

ఎన్నికల ముందో మాట ఇప్పుడో మాట

నాకున్న మూడు ఎకరాలపై చౌటుప్పల్ గ్రామీణ వికాస్ బ్యాంకులో లక్షా అరవై వేల రూపాయలు పంట రుణం తీసుకున్నా. ఇప్పుడు రుణమాఫీ చేస్తున్నరు. కానీ మొదట లక్ష ఆ తర్వాత రెండు లక్షల వరకు రుణం ఉన్న వారికి మాఫీ చేస్తామంటున్నరు. ఒకేసారి అందరికీ చేస్తే బాగుండేది. ఎన్నికల ముందు ఒక మాట ఇప్పుడొక మాట చెప్తున్నరు. రెండు విడుతలో నా పేరు ఉంటదో లేదో తెల్వదు. రేషన్ కార్డు అని ఒక సారి, ఇంటికి ఒక్కరికే అని మరో సారి అని లేనిపోని మాటలతో అయోమయంలో పడేస్తున్నరు. రైతులకు ఇబ్బంది లేకుండా రేవంత్ సర్కారు మాట నిలబెట్టుకోవాలి.

– బాతరాజు సత్తయ్య, రైతు, ఎస్ లింగోటం, చౌటుప్పల మండలం

మహారాష్ట్ర ఎన్నికలకు రూ.వెయ్యి కోట్లు కావాలంట

- కాంగ్రెస్ రాజకీయాలకు తెలంగాణ సంపదే ప్రధానం
- అందుకే రేవంత్ రెడ్డి అనేకమార్లు ఢిల్లీకి వెళ్లి వస్తుండు
- ఓటుకు నోటు కేసులో త్వరలోనే జైలుకెళ్లనున్న రేవంత్
- పొంగులేటి, వివేక్‌తో కాంగ్రెస్ దిగ్గజాలు బీజేపీలో చేరడం ఖాయం
- అక్టోబర్, నవంబర్‌లో మధ్యంతర ఎన్నికలు వచ్చే అవకాశం
- మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

సూర్యాపేట టౌన్, జూలై 18 : త్వరలో జరుగనున్న మహారాష్ట్ర ఎన్నికలకు తెలంగాణ రాష్ట్రం నుంచి రూ.1000 కోట్లు కావాలని, అందుకు సంబంధించిన డబ్బును త్వరగా సమకూర్చాలనే విషయం కోసమే అనేకమార్లు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి వస్తున్నారని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు తెలంగాణ సంపదపైనే ఆశలు పెంచుకుందని ఆరోపించారు. సూర్యాపేటలో గురువారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు తన సొంత నియోజక వర్గంలో సైతం పర్యటించకుండా 17 సార్లు ఢిల్లీకి వెళ్లి వచ్చారని విమర్శించారు. తెలంగాణలో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఢిల్లీకి వెళ్లి సోనియమ్మ ఆశీర్వాదం తీసుకుని వారు ఓకే అంటేనే ఇక్కడ అమలు అవుతాయని ఎద్దేవా చేశారు. త్వరలో మహారాష్ట్రలో జరుగనున్న ఎన్నికలపైనే కాంగ్రెస్ దృష్టి సారించిందని, అక్కడ అధికారం చేపట్టాలంటే సుమారు రూ.వెయ్యి కోట్లు కావాలని, అందుకు సరిపడా సంపద తెలంగాణ నుంచి సమకూర్చే పనిలో ఉందని ఆరోపించారు. అందుకే తెలంగాణలో మంత్రి వర్గ విస్తరణ, కొత్త పీసీసీ అధ్యక్షుడి ఎన్నిక విషయమై అనేకమార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్‌కు ప్రతిసారీ నిరాశతోనే వెనుదిరిగి వచ్చారన్నారు. వారు ఈ విషయాలు తర్వాత చర్చిద్దాం ముందు డబ్బులు కావాలని అడుగుతున్నారని విమర్శించారు. తెలంగాణ సంపదను దోచి ఢిల్లీ పెద్దలకు అప్పగించేందుకు రేవంత్ ప్రయత్నిస్తే ఓటుకు నోటు కేసులో మోదీ ఆయనను జైలుకు పంపడం ఖాయమని తెలిపారు. ఇటీవల పలు కేసుల్లో ఇరుక్కున తమ కుమారులను కాపాడుకునే విషయంలో మంత్రులు పొంగులేటి, వివేక్‌తో కాంగ్రెస్ దిగ్గజ నేతలు త్వరలోనే బీజేపీలో చేరడం ఖాయమన్నారు. అదే జరిగితే అక్టోబర్, నవంబర్‌లో మధ్యంతర ఎన్నికలు రావడం తప్పదని జోష్యం చెప్పారు. ప్రజల పక్షాన పనిచేసే నాయకులు కావాలి తప్ప, స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేసే నాయకులు బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్ నాయకత్వానికి అవసరం లేదన్నారు. అతితక్కువ సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు ప్రారంభమైందని, కేసీఆరే తమకు శ్రీరామ రక్ష అని ప్రజలకు పూర్తిగా అర్థమైందని చెప్పారు. ఆయన వెంట మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

నల్లగొండలో హాల్‌టికెట్ నంబర్లు చూసుకుంటున్న డీఎస్సీ అభ్యర్థులు

సజావుగా డీఎస్సీ పరీక్షలు ప్రారంభం

- తొలి రోజు 314 మంది హాజరు

రామగిరి, జూలై 18 : డీఎస్సీ -2024 ఆన్‌లైన్ పరీక్షలు గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎస్‌పీఆర్ పాఠశాల ఆవరణలోని డీపీఎంఎస్ సెంటర్‌లో సజావుగా ప్రారంభమయ్యాయి. రెండు సెషన్స్‌లో జరిగిన పరీక్షలకు 370మంది అభ్యర్థులకు 314మంది హాజరయ్యారని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ నీలంరెడ్డి వెల్లడించారు. ఉదయం 9 నుంచి 11:30 వరకు జరిగిన స్కూల్ అసిస్టెంట్ సోషల్, ఫిజిక్స్ పరీక్షకు 185మందికి 154మంది హాజరయ్యారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు జరిగిన స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పరీక్షకు 185 మందికి 160మంది హాజరయ్యారు. పరీక్షల తీరును డీఈఓ బి.భిక్షపతి పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రం పరిశీలకుడిగా డీఈఓ కార్యాలయ సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి ఆర్.రామచంద్రయ్య వ్యవహరించారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట తెచ్చుకోవద్దని, హాల్‌టికెట్, ఏదైనా ఒరిజినల్ గుర్తింపు కార్డు, బ్లాక్ లేదా బ్లూ పెన్ను తెచ్చుకోవాలని సూచించారు.

పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలు

నీలగిరి : డీఎస్సీ పరీక్షలకు పోలీస్ శాఖ తరపున అన్ని రకాల భద్రతా చర్యలతోపాటు పరీక్షల కే